# నల్లగొండపై మళ్లీ ఫ్లోరైడ్ పడగ!



**మర్రిగూడ మండలంలో డెంటల్, స్కెలటల్ ఫ్లోరోసిస్ కేసులు నమోదు**

**నాడు మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిస్‌ను తరిమేసిన కేసీఆర్**

**కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదటికి!**

› 5


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 6.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 212 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



సోమవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-56. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి సాయంత్రం 6-24 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 7-06 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-12 నుంచి ఉదయం 9-35 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-57 నుంచి పగలు 3-41 వరకు. అమృతకాలం: పగలు 2-32 నుంచి సాయంత్రం 4-03 వరకు.

## • రోడ్డెక్కిన రైతన్న



రైతుభరోసా 15 వేలు ఇస్తామని చెప్పి మాటమార్చి ఇప్పుడు 12వేలే ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్‌పై రైతులు భగ్గుమంటున్నారు. పెట్టుబడి సాయంలో దగా చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్‌ఎస్ నేతల ఆధ్వర్యంలో సర్కారు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, కార్యకర్తలు

## • గోడకెక్కిన ధోకా



రైతుభరోసా ఎగ్గొట్టి రైతును దగా చేసిన కాంగ్రెస్ సర్కారు తీరును అంకెలతో సహా వివరిస్తూ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో గోడలపై అతికిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# సాగుయోగ్యమైన భూమి 1.48 కోట్ల ఎకరాలు



## ఇవ్వాల్సిన భరోసా 8,880 కోట్లు.. సర్కార్ ఇచ్చేదెంత?

1.36 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ పంటలు

ఉద్యానవన పంటలు మరో 12 లక్షల ఎకరాలు

సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రకారం యాసంగిలో 1.48 కోట్ల ఎకరాలకు రైతుభరోసా ఇవ్వాలి

మొత్తం భూమికిస్తరా? ఇంకా కోతలు పెడ్తరా?

సాగు చేస్తేనే ఇస్తరా? అనే దానిపై స్పష్టత కరువు

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): సాగు యోగ్యమైన ప్రతి ఎకరా భూమికి రైతుభరోసా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ఈ యాసంగిలో ఎంత భూమికి, ఎంతమంది రైతులకు రైతుభరోసా ఇస్తారనే చర్చ జరుగుతున్నది. ఈ నిబంధన ప్రకారం తమకు రైతుభరోసా వస్తుందా? లేదా? అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. సాగు యోగ్యమైన భూమిపై వ్యవసాయ శాఖ లెక్క తేల్చినట్టు తెలిసింది. ఒక్క పంట పండే భూములు, నీళ్ల కొరతతో సాగు చేయనప్పటికీ విత్తనాలు వేసేందుకు అనుకూలంగా ఉండే భూములను సాగు యోగ్యమైన భూములుగా పరిగణించినట్టు సమాచారం. దీని ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.48 కోట్ల ఎకరాల సాగు భూమి ఉన్నట్టు వ్యవసాయ శాఖ లెక్క కట్టినట్టు తెలిసింది. ఇందులో 1.36 కోట్ల ఎకరాలు వ్యవసాయ పంటల భూమి కాగా, మరో 12 లక్షల ఎకరాలు ఉద్యాన పంటలు పండించే భూములున్నాయి. ఆయా భూములను కలిగిన రైతుల సంఖ్య సుమారు 65-68 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం యాసంగిలో కాంగ్రెస్ సర్కారు 1.48 కోట్ల ఎకరాలకు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటుంది. రైతుభరోసా › 2వ పేజీలో



**ఒకవేళ సాగు చేసిన భూమికే ఇస్తే..**

| | |
|---|---|
| యాసంగిలో వ్యవసాయ పంటల సాగు 65 లక్షల ఎకరాలు; ఉద్యాన పంటలు మరో 5 లక్షల ఎకరాలు | మొత్తం యాసంగిలో సాగయ్యే భూమి 70 లక్షల ఎకరాలు |

**సాగు యోగ్యమైనప్పటికీ యాసంగిలో పంట సాగు కాని భూమి సుమారు 78 లక్షల ఎకరాలు**

| | |
|---|---|
| ఈ లెక్కన యాసంగిలో రైతుభరోసా వచ్చేది 70 లక్షల ఎకరాలకే ఈ భూమికి ఇచ్చే రైతుభరోసా 4,200 కోట్లే | సాగు చేయని భూమి పేరుతో 78 లక్షల ఎకరాలకు కోత పెడితే రైతు నష్టపోయేది రూ.4,680 కోట్లు |



గంగాధరలో బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## నిరసనపై నిర్బంధం

**రైతుభరోసా ధోకాపై ఆందోళనలు జరపకుండా సర్కారు ఉక్కుపాదం**

**పోలీసుల్ని ప్రయోగించి అరెస్టులు**

**మధురానగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హౌస్ అరెస్ట్** › 2

**గంగాధర మండలంలో నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**వరంగల్‌లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సహా పలువురు బీఆర్‌ఎస్ నేతల నిర్బంధం**

## వినతిపత్రమూ ఇవ్వనివ్వరా?

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సహా బీఆర్‌ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం**

**పోలీసుల తీరుపై హరీశ్‌రావు ఫైర్** › 5

# కేసీఆర్ రైతుబంధు.. రేవంత్ రాబందు!

## కాంగ్రెస్ అంటే మోసం, దగా, నయవంచన: కేటీఆర్

15వేలు అని చెప్పి 12 వేలే ఇస్తామనడం ధోకా

స్థానిక ఎన్నికలు గట్టెక్కేందుకే భరోసా ప్రకటన

సీఎం రేవంత్‌రెడ్డి మోసాన్ని రైతులు క్షమించరు

రైతులకు తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేవంత్ ముక్కు నేలకు రాయాలె

70 లక్షల మంది రైతుల్ని వంచించినందుకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలె: కేటీఆర్

### నేటినుంచి బీఆర్‌ఎస్ నిరసనలు

**జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు**

**ఎకరానికి 15 వేల పంట పెట్టుబడి సాయం ఇచ్చేదాక గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడ్డుకోండి**

**రైతులకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే.. హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమేనని మండిపడ్డారు. స్థానిక › 2వ పేజీలో



*ఆనాడు రైతుబంధు కింద రూ.10 వేలు ఇస్తే రేవంత్‌రెడ్డి బిచ్చం అన్నరు.. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి? నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి? ముష్టి వేస్తున్నవా? తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తనని వరంగల్ సభలో రాహుల్‌గాంధీ అన్నరు. మరిప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్‌గాంధీ ఎక్కడున్నరు? రాహుల్‌కు వచ్చే దమ్ముందా? వరంగల్‌కు వస్తరా?*

-బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## నలుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అడవుల్లో ఎదురుకాల్పులు

డీఆర్‌జీ కానిస్టేబుల్ మృతి › 7

## ఐదో వంతు భారతీయులకే

హెచ్1బీ వీసాలపై అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం వెల్లడి

టెక్ సంస్థలు ఇన్ఫోసిస్, టీసీఎస్‌లకే అధిక వీసాలు › 7

## రాష్ట్రంలో లక్ష బెల్ట్‌షాపులు!

ప్రతి గ్రామంలో 10 షాపులు

అదనంగా రూ.200 కోట్ల సేల్స్

కాంగ్రెస్ పాలనలో మద్యంపై కరువైన నియంత్రణ › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird (kg) | Dressed with Skin (kg) |
|---|---|---|
| ₹ 72 | 111 | 193 |
| | Retail Live Bird (kg) | Skin Less (kg) |
| | 133 | 219 |

Conditions Apply

Issued in the interest of consumers




హైదరాబాద్ అయ్యప్ప సొసైటీ పరిధిలోని ఖానామెట్‌లో ఆదివారం భవనాన్ని కూల్చివేస్తున్న హైడ్రా బుల్డోజర్

# ఏడంతస్తులు నేలమట్టం

**మాదాపూర్ ఖానామెట్‌లో విరుచుకుపడ్డ హైడ్రా .. బాహుబలి బుల్డోజర్‌తో భవనం కూల్చివేత**

**అయ్యప్పసొసైటీలో ఉన్నవన్నీ దాదాపు అక్రమ కట్టడాలే: హైడ్రా కమిషనర్ రంగనాథ్** › 5

# బీసీబంధుపై విచారణ పిడుగు

లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఆరాతీస్తున్న పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు

లక్ష ఏం చేశారంటూ వివరాల సేకరణ

ఏడాదిన్నర కిందటి బిల్లులివ్వాలని హుకుం

లేదంటే లక్ష వాపస్ ఇవ్వాలని హెచ్చరిక

ఇప్పుడు బిల్లులేంది?.. వృత్తిదారుల ఆవేదన

ప్రభుత్వ తీరుపై బీసీ సంఘాల ఆగ్రహం



హైదరాబాద్, జనవరి 5 (నమస్తేతెలంగాణ): వృత్తిదారుల అభ్యున్నతి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన బీసీబంధుపై కాంగ్రెస్ సర్కారు విచారణ చేపడుతున్నది. సర్కారు అందజేసిన లక్ష రూపాయలను ఏం చేశారో ఆరా తీయాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించింది. దాదాపు ఏడాదిన్నర తర్వాత ఎంక్వైరీ చేస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొన్నది. బిల్లులు, ఖర్చుల వివరాలు సమర్పించకపోతే › 5వ పేజీలో

# నిబంధనల ప్రకారమే పట్టాలు

## కక్ష సాధింపులే లక్ష్యంగా కేసులు?

## సిరిసిల్ల కేంద్రంగా కక్ష రాజకీయాలు

**అధికారపార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగుతున్న అధికారులు**

**ఉన్నతాధికారి ఆదేశాల మేరకు తప్పుడు నివేదికలు**

**దశాబ్దాలుగా ఉన్న రికార్డులు తప్పంటూ రిపోర్టులు**

**కాంగ్రెస్ హయాంలోనే అమల్లోకి పీవోటీ చట్టం**

**బీఆర్‌ఎస్‌పైకి నెట్టేందుకు తప్పుడు ప్రచారం**

కరీంనగర్, జనవరి 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సిరిసిల్ల కేంద్రంగా కక్ష సాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయి. బీఆర్‌ఎస్ నాయకులే లక్ష్యంగా కేసులు నమోదవుతున్నాయి. నిబంధనల ప్రకారమే పట్టాలు పొందినా, వాటిని ఇప్పుడు తప్పుగా చూపిస్తూ, అరెస్టుల పరంపరను కొనసాగించడమే కాకుండా, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఆదేశాలకు ఒక ఉన్నతాధికారి తలొగ్గడమే కాకుండా, క్షేత్రస్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు ఫిర్యాదు చేయిస్తున్నారన్న విమర్శలున్నాయి. మరో వైపు, ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (పీవోటీ) చట్టాన్ని గత కాంగ్రెస్ ప్రభుత్వమే అమల్లోకి తెచ్చినప్పటికీ, ఆ బురదను బీఆర్‌ఎస్‌కు అంటించే ప్రయత్నాలను అధికార పార్టీ నాయకులు చేస్తున్నారు. రికార్డులు తారుమారైనట్టుగా గుర్తిస్తే, నిబంధనల ప్రకారం ముందుగా సదరు భూ యజమానికి నోటీసులు ఇచ్చి, విచారణ చేయాల్సి ఉంటుంది. అయితే, అధికారులు ఆచరణలో ఆ నిబంధనలను విస్మరిస్తున్నారు. ఏదోరకంగా బీఆర్‌ఎస్ నాయకులను లొంగదీసుకొనేందుకు అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలకు కొంతమంది › 8వ పేజీలో

# ఉమ్మడి రాష్ట్రంలోనే బాగున్నం



తెలంగాణ వచ్చినంకనే ఎక్కువ నష్టపోయినం: సీఎం రేవంత్

రాజీవ్ అభయహస్తం చెక్కుల పంపిణీలో వివాదాస్పద వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : తెలంగాణపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి అక్కసు వెళ్లగక్కారు. సాక్షాత్తూ సీఎం హోదాలో స్వరాష్ట్రంపై ఆయన విషం చిమ్మారు. 'ఉమ్మడి రాష్ట్రంలోనే బాగున్నాం.. తెలంగాణ వచ్చాకే ఎక్కువగా నష్టపోయాం' అని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో ఆదివారం జరిగిన రాజీవ్ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీఎస్సీ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు సింగరేణి సంస్థ సాయంతో ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే యువత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని తెలిపారు. కానీ, రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే ఉమ్మడి ఏపీ కంటే ప్రత్యేక తెలంగాణలోనే ఎక్కువ › 6వ పేజీలో

# విధుల్లో చేరకుంటే తొలగించుడే!

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సర్కారు బెదిరింపులు

సమ్మె విరమించాలంటూ డీఈవోల ఆదేశాలు

ముఖ్యమంత్రి, మంత్రి బాటలోనే అధికారులు

భయభ్రాంతులకు గురవుతున్న ఉద్యోగులు › 10